క్లుప్తంగా

దుర్గాదేవి ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా తాడు మహేశ్



బోధన్‌రూరల్‌: బోధన్ పట్టణ సార్వజనిక్ దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా తాడు మహేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణంలోని చక్రేశ్వర శివాలయంలో పట్టణ పెద్దలు, ప్రముఖులు సమావేశం నిర్వహించి 2024–25 సంవత్సరం సార్వజనిక్ దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవ కమిటీను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తాడు మహేశ్, ప్రధాన కార్యదర్శిగా రాజులదేవి పవన్, కోశాధికారిగా నంద్యాల శ్యాంలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పట్టణ ప్రజల సహకారంతో దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాలు, శోభాయాత్ర, నిమజ్జనం కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తామన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



ఆర్మూర్‌టౌన్‌: ప్రజలు తమ పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సుంకే శ్రీనివాస్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛత సమైక్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీ ప్రజలు ఇంటి బయట చెత్తాచెదారం వేయకుండా మున్సిపల్‌కు సంబంధించిన చెత్త సేకరించే వాహనాలకు చెత్తను అందించాలని సూచించారు. కాలనీ సభ్యులు కుక్కర్ భూమన్న, రవికుమార్, సత్యనారాయణగౌడ్, గడ్డం శంకర్, గణేష్, సాయన్న, రవి తదితరులున్నారు

నేడు శివాలయంలో పూజలు

ఆర్మూర్‌టౌన్‌: పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై గల శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీసేవ నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

కార్మికులకు దుస్తుల పంపిణీ



ఎడపల్లి(బోధన్): మంగళ్‌పహాడ్, కుర్నాపల్లి, ఠాణాకలాన్ గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుద్య కార్మికులకు ఎడపల్లి బీజేపీ సీనియర్ నేత కందగుట్ల రాంచందర్ దుస్తులు పంపిణీ చేశారు. 17 గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్య కార్మికులతో సిబ్బందికి తన వంతు సేవా కార్యక్రమాలతో పాటు దుస్తుల పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఠానాకాలన్ గ్రామంలో కొమరం భీం విగ్రహ ఏర్పాటు కోసం తన వంతుగా రూ.10 వేలను విరాళంగా అందించారు. తాజా మాజీ సర్పంచ్ బట్టు హన్మాండ్లు, బీజేపీ నాయకులు కిరణ్, రవితేజ, భూషణం, కొప్పుల రాములు, మల్లెపూల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం-అనర్థాలపై అవగాహన



నందిపేట్(ఆర్మూర్): సీహెచ్ కొండూరులో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్యక్రమ అధికారి లక్ష్మణ్ శాస్త్రి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలు, ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వల్ల వ్యాధుల గురించి వాలంటీర్లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఉమ్మెడ బ్రిడ్జ్, ఉమామహేశ్వర దేవాలయం, గోదావరి నదిలో నిమజ్జనం తర్వాత ఉన్న ప్లాస్టిక్ చెత్తను తొలగించారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిందిగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రాజ్ కుమార్ సూచించారు. తెయూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ కె. రవీందర్ రెడ్డి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్వే పారదర్శకంగా ఉండాలి

నిజామాబాద్ సిటీ: ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా బల్దియా సిబ్బంది చేపట్టిన ఇంటింటి సర్వే పారదర్శకంగా ఉండాలని నగర మున్సిపల్ కమిషనర్ మంద మకరందు అన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఓటరు జాబితాలోని ఓటరు వివరాలు స్వయంగా వారి ఇంటికి వెళ్లి అధికారులు పరిశీలిస్తున్నారు. బూత్‌లెవల్ ఆఫీసర్లతోపాటు బల్దియా అధికారులు సైతం డివిజన్ల వారిగా ఇంటింటి సర్వే చేపట్టారు. ఈక్రమంలో పెద్ద బజార్‌లో ఆదివారం నిర్వహించిన సర్వేను కమిషనర్ పరిశీలించారు.

పేరుకుపోయిన నిమజ్జన వ్యర్థాలు

- అపరిశుభ్రంగా ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని చెరువులు
- చర్యలు తీసుకోని అధికారులు



చెరువులో నిమజ్జనం చేసిన వినాయక విగ్రహాలు

ఆర్మూర్‌టౌన్‌: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని గూండ్ల చెరువులో చిన్నా పెద్ద వినాయక విగ్రహాలు కలిపి సుమారు 400 వరకు నిమజ్జనం చేశారు. విగ్రహాల శిథిలాలు పూజకు ఉపయోగించిన ప్లాస్టిక్ సామాన్లు, పూల దండలు కొంతవరకే తొలగించి అలాగే వదిలేశారు. దీంతో విగ్రహాలు చెరువులో అలాగే ఉన్నాయి. చెరువులో వ్యర్థాలు తొలగించకపోవడంతో నీరు కలుషితమవుతోంది. అలాగే పూజకు సంబంధించిన వ్యర్థాలు నీటిలోనే కుళ్లిపోయి దుర్వాసన వస్తోందని, పశువులు నీళ్లు తాగి అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే కొందరు ఉదయం పూట స్నానాలకు వస్తుంటారని వారు కూడా అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని అంటున్నారు. పూజ సామాన్లలోని గరిక, చిన్న చిన్న పదార్థాలు చేపల గొంతులో ఇరుక్కొని మృతిచెందే అవకాశం ఉందని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువుల్లో పేరుకుపోయిన చెత్త, అలాగే విగ్రహాలను తొలగించి నీటిని కలుషితం కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు



గూండ్ల చెరువులో పేరుకుపోయిన చెత్త



చెరువు ఆవరణలో విగ్రహాల వ్యర్థాలు

వ్యర్థాలను తొలగిస్తాం

గూండ్ల చెరువు, పెర్కిట్, మామిడిపల్లి, కోటార్మూర్ చెరువుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి నీరు కలుషిత కాకుండా చూస్తాం. గణపతి విగ్రహాలను శిథిలాలను తొలగించి మత్స్యకారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.

– రాజు, మున్సిపల్ కమిషనర్, ఆర్మూర్

ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం



జెండావిష్కరణ చేస్తున్న సీపీఎం నాయకులు

రుద్రూర్: ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేయాలని, పార్టీని బలోపేతం చేసే దిశగా కార్యకర్తలు కృషి చేయాలని సీపీఎం వర్ని ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ పిలుపునిచ్చారు. సీపీఎం రుద్రూర్ గ్రామ శాఖ మహాసభ ఆదివారం గంగాధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బస్టాండ్ చౌరస్తాలో పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం పార్టీ ప్రతినిధుల సభలో గత మూడేళ్ల కాలంలో చేసిన ఉద్యమాలపై సమీక్ష చేసి, భవిష్యత్ కార్యాచరణపై పలు తీర్మానాలు చేశారు. రుద్రూర్‌లో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇళ్లను అర్హులైన పేదలకు ఇచ్చేటట్లు చూడాలని సభలో తీర్మానించారు. మహాసభలో సీపీఎం రుద్రూర్ గ్రామ కార్యదర్శిగా నెల్లూరి లక్ష్మణ్, భీమయ్య(హమాలి), గంగాధర్(చేతి వృత్తిదారుల), గంగారాం(కేవీపీఎస్), సురేష్(ట్రాక్టర్ డ్రైవర్స్), గంగాధర్(డీవైఎఫ్ఐ)లను పార్టీ తరపున ఆ సంఘాల బాధ్యులుగా ఎన్నుకున్నట్లు నన్నేసాబ్ తెలిపారు.

రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం విఫలం



మాట్లాడుతున్న బీజేపీ నేత కలిగోట గంగాధర్

ఆర్మూర్‌టౌన్‌: రుణమాఫీ చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచిపోయారన్నారు. రైతులను ఇబ్బందిపెట్టిన ఏ ప్రభుత్వం రాష్ట్రంలో బాగుపడలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ ముఖ్య సలహాదారుడుగా బాధ్యతలు తీసుకున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి రైతులకు రుణమాఫీ, పెట్టుబడి సాయం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకుంటే ఉద్యమం చేస్తామన్నారు. బీజేపీ నాయకులు నూతుల శ్రీనివాస్‌రెడ్డి, ద్యాగ ఉదయ్, పోల్కం వేణు, రాజేశ్వర్, భోజన్న, కాపెల్లి లింగం, ఒడ్డెన్న పాల్గొన్నారు.

క్రీడల్లో సత్తా చాటిన నలంద విద్యార్థులు



బహుమతులు అందజేస్తున్న ఎస్‌హెచ్‌వో రవి కుమార్

పెర్కిట్(ఆర్మూర్): చేపూర్‌లో నిర్వహించిన అర్బన్ పాఠశాలల క్రీడా పోటీల్లో మామిడిపల్లి నలంద హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటినట్లు కరస్పాండెంట్లు నలంద ప్రసాద్, నలంద సాగర్ ఆదివారం తెలిపారు. బాలుర జూనియర్స్ వాలీబాల్ విభాగంలో, బాలుర సబ్ జూనియర్స్ కబడ్డీ విభాగంలో విజేతలుగా నిలిచారు. అలాగే బాలుర సబ్ జూనియర్స్ ఖోఖో, జూనియర్స్ ఖోఖోలో రెండో స్థానంలో నిలిచారు. దీంతో పాటు మార్చ్ ఫాస్ట్, అథ్లెటిక్స్‌లో అద్భుత ప్రతిభ కనబరిచినట్లు వారు తెలిపారు. పీఈటీ అంజత్‌ను ఈ సందర్భంగా అభినందించారు.

మిలాద్ ఉన్ నబీ వేడుకలు



నవీపేట: ముస్లింల ఆరాధ్య దైవం మహ్మద్ ప్రవక్త పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రంలోని ముస్లింలు మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వీధులలో ర్యాలీ నిర్వహించి నృత్యాలు చేశారు. ఈనెల 16న గణేష్ నిమజ్జన ఉత్సవాలు ఉండటంతో వేడుకలను వాయిదా వేసి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మోదీకి మద్దతుగా నిలవాలి



వెంకటాపూర్‌లో సభ్యత్వం అందజేస్తోన్న బీజేపీ నాయకులు

మాక్లూర్: యువత ప్రధాని మోదీకి మద్దతుగా నిలువాలని బీజేపీ మండల అధ్యక్షుడు రామవత్ సురేష్ నాయక్ కోరారు. ఆదివారం రాంపూర్, వెంకటాపూర్ గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్‌నాయక్ మాట్లాడుతూ.. దేశ ప్రధాని మోదీని ప్రపంచ దేశాలు గుర్తిస్తున్నాయన్నారు. అన్ని వర్గాల ప్రజలు బీజేపీ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. బూత్ అధ్యక్షుడు మహేష్, సీనియర్ నాయకుడు రాజు పాల్గొన్నారు.



టీచర్స్ కాలనీలో సభ్యత్వం అందజేస్తున్న నేతలు

ఆర్మూర్ పట్టణంలో..

ఆర్మూర్‌టౌన్‌: పట్టణంలోని టీచర్స్ కాలనీలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు ప్రముఖ న్యాయవాది లోకభూపతిరెడ్డి పాల్గొని సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఇంటింటికి తిరుగుతూ.. 8800002024కు కాల్ చేయించి బీజేపీ సభ్యత్వ నమోదు చేయించారు. లోకభూపతిరెడ్డి మాట్లాడుతూ.. బీజేపీతోనే దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందన్నారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్, అధ్యక్ష, కార్యదర్శులు ద్యాగ ఉదయ్, వేణు, విజయానంద్, దాసరి గోపి, సతీష్ పాల్గొన్నారు.

ఘనంగా పురుగుల పోచమ్మ పండగ



వర్ని(చందూర్): చందూర్ మండల కేంద్రంలో పురుగుల పోచమ్మ పండుగను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. సొసైటీ చైర్మన్ అశోక్, మాజీ సర్పంచ్ సాయిరెడ్డి, నాయకులు రాంరెడ్డి, మాధవరెడ్డి, శేఖర్, సంఘయ్య, దశరథ్ పాల్గొన్నారు.

కోతకు గురవుతున్న చెరువు కట్ట



కోతకు గురైన చెరువు కట్ట ప్రదేశాన్ని చూపిస్తున్న రైతులు

రుద్రూర్: మండల కేంద్రంలోని చెరువు కట్ట కోతకు గురవుతుందని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు కట్ట బలహీనంగా మారిందని భయాందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు కట్టను సందర్శించి చర్యలు చేపట్టాలని వారు కోరారు.

కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి



బహుమతులను అందజేస్తున్న ఎస్‌హెచ్‌వో రవి కుమార్

పెర్కిట్(ఆర్మూర్): విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో రవి కుమార్ సూచించారు. ఆర్మూర్ మండలం చేపూర్ క్షత్రియ పాఠశాలలో నిర్వహించిన అర్బన్ పాఠశాలల క్రీడా పోటీలు శనివారం రాత్రి ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ఎస్‌హెచ్‌వో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు స్నేహితులతో గ్రూపు డిస్కషన్స్ చేస్తూ విజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. అలాగే స్మార్ట్ ఫోన్‌ను వ్యసనంగా మార్చుకోవద్దన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఎంఈవో రాజ గంగారం, క్షత్రియ విద్యా సంస్థల యాజమాన్యం అల్జాపూర్ గంగాధర్, దేవేందర్, క్రీడల కన్వీనర్ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీ నరసింహ స్వామి, పీఈటీలు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆవిర్భావం చరిత్రాత్మక సందర్భం



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ పూర్వ విద్యార్థి, పట్టణ ప్రముఖుడు జి.శివరాజు

బోధన్: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) ఆవిర్భావ నేపథ్యం విప్లవోద్యమ చరిత్రలో చరిత్రాత్మక సందర్భమని పీడీఎస్‌యూ మాజీ నాయకుడు, పట్టణ ప్రముఖుడు జి.శివరాజు అన్నారు. పీడీఎస్‌యూ ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం పట్టణ కేంద్రంలోని తాలూకా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో నిర్వహించిన డివిజన్ స్థాయి పీడీఎస్‌యూ పూర్వ, ప్రస్తుత విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, రంగవల్లిల రక్తతర్పణతో బిగిపిడికిలి జెండాతో ఏర్పడిన పీడీఎస్‌యూ నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. ఈ నెల 30న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో రాష్ట్ర స్థాయి స్వర్ణోత్సవ సభ జరుగనుందని, ఈ ప్రాంతం నుంచి విద్యార్థులు అధిక సంఖ్యలో తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. పీడీఎస్‌యూ మాజీ నాయకులు సంజీవ్ కుమార్, గంగారాం, మల్లేష్, బలరామరాజు, లింగం, గణేష్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్, గణేష్, ప్రతినిధులు మౌనిక, గంగాకిషోర్, మహిపాల్, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఉపాధిపై దెబ్బ.. ఆందోళనలో కార్మికులు

- జాతీయ రహదారి విస్తరణలో చార్‌బాయ్ కంపెనీ భవనానికి ముప్పు
- తమ ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని బీడీ కార్మికులు, కమీషన్ ఏజెంట్ల ఆందోళన
- భవనానికి నష్టం వాటిల్లకుండా డిజైన్‌లో మార్పులు చేయాలని వినతి



చార్‌బాయ్ కంపెనీ వద్ద సమావేశమైన కమీషన్ ఏజెంట్లు, రైతు కూలీ సంఘం నాయకులు

మోర్తాడ్(బాల్కొండ): జాతీయ రహదారి–63 విస్తరణలో భాగంగా మోర్తాడ్‌లోని ఛార్‌బాయ్ బీడీ కంపెనీ బ్రాంచి భవనానికి ముప్పు వాటిల్లనుంది. కమీషన్ ఏజెంట్లు సొంతంగా నిధులు సమకూర్చుకుని కట్టుకున్న భవనం నష్టపోనుండటం, కంపెనీ యాజమాన్యం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోతే బీడీ కార్మికులు అధిక సంఖ్యలో రోడ్డున పడే ప్రమాదం ఉంది. గతంలో గాండ్లపేట్‌లో అద్దె భవనంలో ఈ బీడీ కంపెనీ బ్రాంచి కొనసాగింది. సొంత భవనాన్ని కమీషన్ ఏజెంట్లు నిర్మించుకోవాలని లేకుంటే మరో చోటకు బ్రాంచిని తరలిస్తామని యాజమాన్యం హుకుం జారీ చేయడంతో సొంత నిధులతో 20 ఏళ్ల కింద భవనం నిర్మించారు. 45 మంది టేకేదారులు, వారి పరిధిలో దాదాపు 6వేల మంది బీడీ కార్మికులు ఉపాధి పొందుతున్నారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా బైపాస్ రోడ్డును నిర్మిస్తున్నారు. ఒక వేళ బైపాస్ రోడ్డు నిర్మించకుండా ఉన్న రోడ్డును విస్తరిస్తే బీడీ కంపెనీ భవనానికి ఎలాంటి ముప్పు వాటిల్లదు. జాతీయ రహదారి నిబంధనల ప్రకారమే 75 ఫీట్ల కంటే ఎక్కువ దూరంలో భవనం నిర్మించారు. బైపాస్ రోడ్డు వేయడం వల్ల బీడీ కంపెనీ భవనంతో పాటు ఖాళీ స్థలం మొత్తం నష్టపోవాల్సి వస్తోంది. బీడీ కార్మికులు, కమీషన్ ఎజెంట్లు, కంపెనీలో పని చేసే కార్మికులను దృష్టిలో ఉంచుకుని బైపాస్ రోడ్డు నిర్మాణం డిజైన్‌ను మార్పు చేస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. పాత డిజైన్ ప్రకారం రోడ్డును విస్తరిస్తే బీడీ కంపెనీ భవనానికి ఎలాంటి ముప్పు వాటిల్లకుండా ఉంటుంది. దీనిపై న్యాయ పోరాటం చేస్తామని కమీషన్ ఎజెంట్లు, బీడీ కార్మికుల సంఘాలు చెబుతున్నాయి. కొన్ని చోట్ల జాతీయ రహదారి విస్తరణ డిజైన్‌లలో మార్పులు చేసినట్లు తెలుస్తోంది. మోర్తాడ్‌లోను అదే చొరవ తీసుకోవాలని బీడీ పరిశ్రమపై ఆధారపడిన కుటుంబాల సభ్యులు కోరుతున్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	మన్యం ధీరుడు (తెలుగు) - 01.25, చిక్లెట్స్ (తెలుగు) - 4.10, ఫైలం పిల్లగా (తెలుగు) - 6.50 హైడ్ ఎన్ సైక్ (తెలుగు) - 9.40
స్క్రీన్-3 –	మత్తు వదలరా-2(తెలుగు)-12.15 3.15 6.15 9.15
స్క్రీన్-4 –	సరిపోదా శనివారం- 11.30, 3.05, 6.40, 10.15

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	35: చిన్నకథ కాదు (తెలుగు)-4.30, మత్తు వదలరా(తెలుగు)- 7.20 10.25
స్క్రీన్-2	సరిపోదా శనివారం (తెలుగు) - 1.30 7.25
స్క్రీన్-3	ట్రాన్స్‌ఫార్మర్స్ (ఇంగ్లీష్ 3డీ) - 11.00, 4.40, 10.35, ప్రేమనగర్ (తెలుగు) - 7.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఫైలం పిలగా(తెలుగు)-1.15, మత్తు వదలరా-2 (తెలుగు) - 4.00, 7.00, 10.00
స్క్రీన్-2	ట్రాన్స్‌ఫార్మర్స్ వన్(3డీ ఇంగ్లీష్) - 11.00, 4.35, యుద్ధ (హిందీ) - 1.30, 7.05, స్త్రీ - 2 (హిందీ) - 10.10
స్క్రీన్-3	35 : మత్తువదలరా-2 -1.15, సరిపోదా శనివారం - 4.15 10.30, తుంబడ్ (హిందీ) - 7.50
స్క్రీన్ -4	చిక్లెట్స్ (తెలుగు)-9.55, తుంబడ్(హిందీ) - 12.35, యుద్ధ(హిందీ)-3.15, ప్రేమాభిషేకం-6.20, ప్రేమనగర్(తెలుగు)-10.10
లలితామహల్	సరిపోదా శనివారం (తెలుగు)
దేవి	మత్తు వదలరా-2 (తెలుగు)
నటరాజ్	యుద్ధ (హిందీ)
విజయ్	ఎ.ఆర్.ఎం 3డీ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	75,900	వెండి (కిలో)	91,000
22 క్యారెట్స్	69,097		

– నిజామాబాద్ బిజినెస్

పలువురికి సన్మానం



ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌లను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కమ్మర్‌పల్లి ఏఎంసీ చైర్మన్ పాలెపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్నలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం శాలువా, పూలమాలతో సన్మానించారు. పార్టీ మండలాధ్యక్షుడు సుంకెట రవి, నాయకులు సింగిరెడ్డి శేఖర్, బుచ్చిమల్లయ్య, ప్రదీప్, కిషన్‌గౌడ్ పాల్గొన్నారు.

వేల్పూర్ ఏఎంసీ వైస్ చైర్మన్‌కు..

వేల్పూర్: వేల్పూర్ ఏఎంసీ వైస్ చైర్మన్‌గా నియమితులైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డిని కాంగ్రెస్ నాయకులు ఆదివారం శాలువాతో సన్మానించారు. జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు టక్కర్ గంగాధర్, సొసైటీ డైరెక్టర్ నర్సారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



వేల్పూర్ వైస్ చైర్మన్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోటగిరి ఏఎంసీ చైర్మన్‌కు..



కోటగిరి ఏఎంసీ చైర్మన్‌ను సన్మానిస్తున్న బీఎస్పీ నేతలు

రుద్రూర్: కోటగిరి ఏఎంసీ చైర్మన్ గైక్వాడ్ హన్మంత్, డైరెక్టర్ పుప్పాల గంగారాంలను ఆదివారం బీఎస్పీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి న్యాయవాది నీరడి ఈశ్వర్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. బీఎస్పీ జనరల్ సెక్రెటరీ దాసరి శ్యామ్, చరణ్, సాయిలు, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

దళితరత్న అవార్డు గ్రహీతకు..



సాయిలును సన్మానిస్తున్న మాలమహానాడు సభ్యులు

రుద్రూర్: దళిత రత్న అవార్డు గ్రహీత బంగారు సాయిలును ఆదివారం కోటగిరి మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాల మహానాడు సభ్యులు మాట్లాడుతూ.. న్యూఢిల్లీలో జంతర్ మంతర్ ధర్నా చౌక్ వద్ద ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా, మాలలకు మద్దతుగా బంగారు సాయిలు మాట్లాడడం ఎంతో ఆనందాన్ని కల్గించిందన్నారు. మాల మహానాడు మండల అధ్యక్షుడు మీర్జాపూర్ చిన్న సాయన్న, ఉపాధ్యక్షుడు ఉప్పల సైదయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బ్యాగరి రాములు , పాల గంగారాం, తదితరులు పాల్గొన్నారు.